సాక్షి

15-04-2017

# అంతర్జాతీయ స్థాయికి కొండపల్లి బొమ్మ

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే:** కొండపల్లి బొమ్మను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్‌ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ హస్త కళల అభివృద్ధి సంస్థ, కొండపల్లి కొయ్య బొమ్మల కళాకారులకు బొమ్మల తయారీ కిట్ల పంపిణీని బి.కాలనీ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎంపీ హాజరై మాట్లాడారు. కొండపల్లి కోట, బొమ్మల వల్ల రాష్ట్రానికి మంచి పేరు, ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. అనాదిగా వస్తున్న ఈ హస్త కళను భావితరాలు కూడా నేర్చుకుని కొండపల్లి ఖ్యాతిని చాటాలని సూచించారు. యువతరం చదువుకుని ఆ నైపుణ్యతను ఈ కళకు వర్తింపజేయాలని సూచించారు. తొలగించిన చెట్ల స్థానంలో తిరిగి మొక్కలను నాటితే కలప సమస్య ఉండదని పేర్కొన్నారు.



కొండపల్లి బొమ్మను పరిశీలిస్తున్న ఎంపీ కేశినేని శ్రీనివాస్

రెండేళ్ల నవ్యాంధ్రకు చారిత్రక పేరు తీసుకొచ్చిన కొండపల్లి బొమ్మను రాష్ట్ర ప్రభుత్వం మరింతగా ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు. లేపాక్షి, కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా కొయ్య బొమ్మల కళాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. లేపాక్షి ఛైర్మన్‌ పాలిప్రసాద్‌ మాట్లాడుతూ కళకు కొత్త కళాకారులు ఉద్భవించాలని సూచించారు. యువతరం ఇందుకు నడుం కట్టాలని పేర్కొన్నారు. లేపాక్షి జనరల్‌ మేనేజర్‌ లక్ష్మీనాథ్‌ మాట్లాడుతూ పలు చోట్ల బొమ్మల ప్రదర్శనల ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని తెలిపారు. అంబేడ్కర్‌ జయంతి సందర్భంగా 40 మంది కళాకారులకు కిట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్‌ మనోజ్‌, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
15-04-2017

# కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ ఖ్యాతి

**పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని**

కొండపల్లి (ఇబ్రహీంపట్నం) : కొండపల్లి బొమ్మల పరిశ్రమకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని అన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను కొండపల్లి బీకాలనీ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. ఎంపీ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటా



హస్తకళాకారులకు కిట్లు అందజేస్తున్న ఎంపీ కేశినేని నాని, లక్ష్మీనాథ్

నికి పూలమాలలతో పుష్పాంజలి ఘటించారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్రం నుంచి కొండపల్లి బొమ్మల అభివృద్ధికి రూ.1.30 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేసినట్లు చెప్పారు. అందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. ఎంపీ నిధులు రూ.26 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. లేపాక్షి చైర్మన్ కాళీప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ బందర్ రోడ్డు పక్కన షోరూం నెలకొల్పాలని సూచించారు. టీవోటీలతో ఉత్తమ శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం హస్తకళాకారులకు కిట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. లేపాక్షి జీఎం లక్ష్మీనాథ్, తదితరులు పాల్గొన్నారు.